ధనయజ్ఞం కాంగ్రెస్ పేటెంట్

- తట్ట మట్టి తీయకుండా కోట్లు కొల్లగొట్టింది మీరుకాదా?
- కాంగ్రెస్ డెకాయిటీ మురానే రాష్ట్రాన్ని నిలువునా ముంచింది
- కేసీఆర్‌ను డెకాయిట్ అనడానికి మీకు నోరెలా వచ్చింది?
- బజారు భాషలో ఉత్తమ్ చేరిండు
- మీదంతా పెండింగ్.. బీఆర్ఎస్‌ది రన్నింగ్ ప్రాజెక్టుల చరిత్ర
- మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలపై నిప్పులు చెరిగినమాజీ మంత్రి హరీశ్‌రావు
- 'డెకాయిటీ కాంగ్రెస్ ఆనవాళ్లు ఇవిగో' అంటూ 'ప్రాణహిత- చేవెళ్ల'పై లెక్కలతో కడిగేసిన హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 31 (నమస్తే తెలంగాణ) : 'జలయజ్ఞంలో ఈపీసీ కాంట్రాక్ట్ పద్ధతిని ప్రవేశపెట్టి, ప్రాజెక్టుల అంచనా విలువలను ఇష్టారీతిగా పెంచి ఏజెన్సీలకు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చే విధానాన్ని తెచ్చి, నిబంధనలకు విరుద్ధంగా సర్వే, డిజైన్ అడ్వాన్స్‌లను 0.5 శాతం నుంచి 3.5 శాతానికి పెంచుకొని రాష్ట్రాన్ని డెకాయిటీ చేసింది ఎవరు ? వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్నది మీరు కాదా?' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. మొదట జీవో 124 (2007, మే 16) ద్వారా రూ.17,875 కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు అంచనా వ్యయానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసి 19 నెలల్లోనే పనులు మొదలు పెట్టకుండానే జీవో 238 (2008, డిసెంబర్ 12) ద్వారా రూ.38,500 కోట్లకు పరిపాలనా అనుమతులను సవరించింది ఉత్తమ్‌కుమార్ మంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? అని హరీశ్ ప్రశ్నించారు. 'డెకాయిటీ కాంగ్రెస్ ఆనవాళ్లు ఇవిగో' అంటూ మంత్రి ఉత్తమ్ తీరుపై నిప్పులు చెరిగారు. 'తుమ్మిడిహట్టి బరాజ్ కోసం మహారాష్ట్రతో ఒప్పందం చేసుకోకుండానే ప్రాజెక్టు పనులను 7 లింకులు, 28 ప్యాకేజీలుగా విభజించి, టెండర్లు ఖరారు చేసి తలను వదిలేసి తోక దాకా ఏకకాలంలో పనులు ప్రారంభించి అడ్వాన్స్‌లు దండుకున్నది మీరు కాదా?' అని ప్రశ్నించారు. 2010లో కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్‌ను రూ.40,300 కోట్లకు సవరించి పంపింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? అని, అందులో ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి భాగం లేదా? అని ఉదహరించారు. 2008-09 నుంచి 2012 దాకా పెట్టిన ఖర్చు వివరాలను హరీశ్ వెల్లడించారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టులో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాధనం డెకాయిటీ ఇదీ అని వివరించారు.

> వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థానంలో నిలబెట్టిన కేసీఆర్‌ను డెకాయిట్ అని అనడానికి మీకు నోరెలా వచ్చింది? - హరీశ్

> తట్టెడు మట్టి తీయకుండానే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.17 వేల కోట్ల నుంచి రూ.40 వేల కోట్లకు పెంచుకున్నది ఉత్తమ్‌కుమార్ మంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? - హరీశ్

తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టిన చరిత్ర కేసీఆర్‌ది

రాష్ట్రం ఏర్పడిన 9 ఏండ్లలో వ్యవసాయ రంగం, మానవాభివృద్ధి సూచీల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది అని హరీశ్‌రావు స్పష్టంచేశారు. 2014-15 నుంచి 2023-24 మధ్య కాలంలో ఆహార పంటల ఉత్పత్తి వృద్ధిరేటు పెరుగుదలపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన నివేదికలో పేర్కొన్న అంశం ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. 16.42 శాతం వృద్ధిరేటును సాధించి, పంజాబ్, హర్యానా, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర లాంటి పెద్ద రాష్ట్రాలను వెనక్కినెట్టి తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని ఉదహరించారు. రెండో స్థానంలో ఉన్న మహారాష్ట్ర సాధించిన వృద్ధిరేటు కూడా 7.11 శాతమేనని, అవి తెలంగాణ దరిదాపుల్లో కూడా లేవని పేర్కొన్నారు. ఆ నివేదిక ప్రకారం తెలంగాణలో 2014-15లో పంటల సాగు విస్తీర్ణం 1.29 కోట్ల ఎకరాలు ఉంటే 2022-23 నాటికి అది 2.21 కోట్ల ఎకరాలకు పెరిగిందని, ఆహార పంటల ఉత్పత్తి, పంటల విస్తీర్ణంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలబెట్టింది కేసీఆర్, ఆయన ప్రవేశపెట్టిన రైతు అనుకూల వ్యవసాయ విధానాలు కావా? అని ప్రశ్నించారు.

> తుమ్మిడిహట్టి బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్రతో ఎలాంటి ఒప్పందం చేసుకోకుండానే ప్రాజెక్టును ప్యాకేజీలుగా విభజించి టెండర్లు వేసి.. తలను వదిలేసి తోకదాకా ఏకకాలంలో పనులు ప్రారంభించి అడ్వాన్స్‌లు దండుకున్నది మీరు కాదా? అందులో ఉత్తమ్ కుమార్‌రెడ్డికి భాగం లేదా? - హరీశ్

మీది పెండింగ్ ప్రాజెక్టుల చరిత్ర

కేసీఆర్ మానసపుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితం కండ్ల ముందు సాక్షాత్కరించిందని హరీశ్‌రావు స్పష్టంచేశారు. తెలంగాణ వ్యవసాయానికి కాళేశ్వరం ఊపిరిలూదిందని, దేశ వ్యవసాయ రంగంలో తెలంగాణను ఆగ్రభాగాన నిలిపిందని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు వదిలిపెట్టిపోయిన అనేక పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి వాటిని రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి, సాగునీటి సౌకర్యాల కల్పనలో అద్భుతమైన ప్రగతి సాధించినందునే రాష్ట్రంలో వృద్ధిరేటు సాధ్యమైందని చెప్పారు. కాళేశ్వరంతో పాటు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, తుమ్మిళ్ల, భక్తరామదాసు, చౌటుపల్లి, హనుమంత్‌రెడ్డి ఎత్తిపోతల, గూడెం తదితర ఎత్తిపోతల పథకాలు, సింగూరు, కిన్నెరసాని కాలువలు, కుమ్రంభీం, నీల్వాయి, గొల్లవాగు, మత్తడివాగు, ర్యాలీవాగు, గడ్డెన్నసుద్దవాగు, పాలెంవాగు, బేతుపల్లి వరద కాలువ, గట్టు పొడిచిన వాగు, తదితర ప్రాజెక్టులను పూర్తి చేసి, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్, ఘన్‌పూర్ ఆనకట్ట కాలువలు, స్వర్ణ, సాత్నాల, చెలిమెలవాగు, నల్లవాగు, సదర్‌మాట్ ఆనకట్ట కాలువల ఆధునికీకరణ, 28 వేల చెరువుల పునరుద్ధరణ, నదులు, వాగులపై చెక్ డ్యాంల నిర్మాణం, ప్రాజెక్టులతో చెరువుల అనుసంధానం ఇట్లా బహుళ అంచెల వ్యూహాన్ని అమలు చేయటం వల్ల రాష్ట్రంలో రెండు పంటలకు సాగునీటి సరఫరా అనూహ్యంగా పెరిగిందని వివరించారు. శ్రీరాంసాగర్ రెండో దశ కాలువల వ్యవస్థను పూర్తి చేసి కాళేశ్వరం ద్వారా 4 లక్షల ఎకరాలకు మొదటిసారి నీరందించింది కేసీఆర్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. భూగర్భ జలాలు పెరగడం వల్ల, వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన కరెంటు సరఫరా చేసినందువల్ల 30 లక్షల బోర్ల కింద సుమారు 45 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని వివరించారు.

> దేవాదుల ప్రాజెక్టులో 300 రోజులు 60 టీఎంసీల నీటిని ఎత్తిపోశామని మీరు గొప్పలు చెప్పుకొంటున్నరు..కేసీఆర్ ప్రభుత్వం సమ్మక్కసాగర్ బరాజ్ కట్టకపోయి ఉంటే మీరు ఆ పని చేయగలిగేవారా? - హరీశ్

మొబిలైజేషన్ అడ్వాన్స్ చెల్లింపులు
651. 28 కోట్లు

సర్వే అండ్ ఇన్వెస్టిగేషన్ కోసం చెల్లింపులు
829.51 కోట్లు



పనుల కోసం చెల్లింపులు
151.93 కోట్లు

భూసేకరణకు :
16.93 కోట్లు

ఇతర ఖర్చులు :
14.52 కోట్లు

నాలుగేండ్లలో పనులు, భూసేకరణ కోసం పెట్టిన ఖర్చు : రూ.151.93 కోట్లు + రూ.16.93 కోట్లు = 168.86 కోట్లు

మొబిలైజేషన్‌కు చెల్లింపులు (2014,జూన్ వరకు): రూ.651.28కోట్లు + రూ.775.32కోట్లు = రూ.1,426.60 కోట్లు

> తెలంగాణ ఏర్పడిన 9 ఏండ్లలో వ్యవసాయ రంగ అభివృద్ధి, మానవాభివృద్ధి సూచీల్లో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌ది. 2014-15 నుంచి 2023-24 మధ్య ఆహార పంటల వృద్ధిరేటు పెరుగుదలపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికలో పేర్కొన్న అంశం ఉత్తమ్‌కుమార్‌కు తెలియదా? - హరీశ్

సమ్మక్క బరాజ్ లేకుంటే ఎత్తిపోసేవారా?

'వ్యవసాయ రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటిస్థానంలో నిలబెట్టిన కేసీఆర్‌ను డెకాయిట్ అని అనడానికి మీకు నోరెలా వచ్చింది' అంటూ ఉత్తమ్‌కుమార్ తీరుపై హరీశ్ ధ్వజమెత్తారు. దేవాదుల ప్రాజెక్టులో 300 రోజులు 60 టీఎంసీల నీటిని ఎత్తిపోశామని గొప్పలు చెప్పుకునే ముందు సమ్మక్కసాగర్ బరాజ్ కట్టకపోయి ఉంటే ఆ పని చేయగలిగేవారా? ఆలోచించాలని ? సూచించారు. అసలు నీటి నిల్వ అనేదే లేకుండా దేవాదుల ప్రాజెక్టును చంద్రబాబు రూపకల్పన చేస్తే, కంతనపల్లి పేరు మీద ప్రాజెక్టును ఆదివాసీ గ్రామాల ముంపు, పునరావాసం, పర్యావరణ సమస్యల్లో కూరుకుపోయేలా చేసి కట్టకుండా వదిలేసింది కాంగ్రెస్ కాదా? అని భగ్గుమన్నారు. దేవాదుల కింద ఆయకట్టును, దాని పరిధిలో ఉన్న వేలాది చెరువులను నింపేందుకు బరాజ్ అవసరాన్ని గుర్తించి ముంపు, పునరావాసం, పర్యావరణ సమస్యలు తొలగించి సమ్మక్క బరాజ్‌ను మూడేండ్లలో నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వమని, ఆ బరాజ్ నిర్మించిన తర్వాతే దేవాదుల కింద పంపింగ్ ఎక్కువ రోజులు చేసే వెసులుబాటు కలిగిందని కుండబద్దలు కొట్టారు.

కట్టింది మేము.. ఖాతాలో వేసుకున్నది మీరు..

కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలను తమ విజయాలని చెప్పుకోవటం కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్తేమీ కాదని హరీశ్‌రావు ఎద్దేవాచేశారు. సీతారామ ప్రాజెక్టులో మూడు పంప్‌హౌస్‌లు పూర్తిచేసి రెడీగా పెడితే బటన్ నొక్కి ప్రాజెక్టు తమ ఘనత అని చెప్పుకోవడం చూసి ఖమ్మం జిల్లా ప్రజలు నవ్వుకున్నారని, ఆ వంతు ఇప్పుడు వరంగల్ ప్రజలకు వచ్చిందని చెప్పారు. కమీషన్ల కోసం జలయజ్ఞాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ వదిలిపెట్టిన ప్రాజెక్టులను

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చేదంలో భాగంగా పూర్తిచేసింది కేసీఆర్ సర్కారేనన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని హరీశ్ స్పష్టంచేశారు.

గృహజ్యోతిని అటకెక్కించిన సర్కార్

గృహజ్యోతి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించిందని హరీశ్‌రావు విమర్శించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తున్నట్టు డబ్బా కొట్టుకుంటున్నదని, గృహజ్యోతి అంతా ఉత్తదేనని క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులు చెప్తున్నాయని ఉదహరించారు. జీరో బిల్లులు జనరేట్ కాలేదనే నెపంతో పేదల నుంచి పెండింగ్ బిల్లులు వసూలు చేయడం దుర్మార్గమని, ఎన్నికల ముందు ఓమాట, అధికారంలోకొచ్చాక మరోమాటగా కాంగ్రెస్ వ్యవహరిస్తున్నదని శనివారం ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. మ్యానిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీలు, 13 హామీల్లో ఒక్క పథకాన్నయినా ఈ ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేసిందా? అని ప్రశ్నించారు.

దోపిడీ చేస్తున్న మీరే డెకాయిట్లు

- రేవంత్ కంటే ఎక్కువగా కేసీఆర్‌ను తిడితే సీఎం అవుతా అనుకుంటున్నడేమో!
- రాజగోపాల్‌రెడ్డి మాటలకు సంబురపడి బూతులు
- మంత్రి ఉత్తమ్‌పై వేముల ఫైర్

హైదరాబాద్, ఆగస్టు 31 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్లు అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్‌ను డెకాయిట్ అనడం ఉత్తమ్ కుమార్‌రెడ్డి దిగజారుడు తనానికి నిదర్శనమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలకు సంబురపడి ఉత్తమ్ తనకు తాను ముఖ్యమంత్రిగా ఊహించుకొని రేవంత్‌రెడ్డిలా బూతులు మాట్లాడుతున్నాడా? లేక కాంగ్రెస్‌లో రేవంత్‌రెడ్డిని మించి కేసీఆర్‌ను తిడితే సీఎం అవుతానని అనుకుంటున్నాడా? అని సం దేహం వ్యక్తంచేశారు. 'ప్రజలను ఏమార్చి అధికారంలో కొచ్చి దోపిడీ పాలన చేస్తున్న మీరు డెకాయిట్లు' అని ఉత్తమ్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. 'ఉత్తమ్ మాటలు దొంగే దొంగ అన్నట్టు ఉన్నయ్. సివిల్ సప్లయీస్‌లో మీరు చేసిన అవినీతిపై అసెంబ్లీ సాక్షిగా నిలదీస్తే సమాధానం చెప్పకుండా పారిపోయిన మీరు డెకాయిట్.. అధికారంలోకి తొమ్మిది నెలలైనా ఇంకా పాలన మీద పట్టు రాలేదు. ప్రజల సమస్యలు గాలికొదిలి అందిన కాడికి దోచుకుంటున్న మీరు డెకాయి ట్.. చివరికి గురుకులాల్లో పిల్లల నోటికాడి ముద్దను కూడా లాక్కొని మిం గుతున్న కాంగ్రెస్ నాయకులు డెకాయిట్లు' అంటూ విమర్శించారు. 'పరిపాలన మీద దృష్టి పెట్టకుండా ఇంకా కేసీఆర్ మీదపడి ఏడవటం మీ చేతకాని తనానికి నిదర్శనం' అంటూ ఎద్దేవాచేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తూ కాలం వెల్లదీస్తున్న మిమ్ముల్ని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెప్తారని, కేసీఆర్‌పై మీరెన్ని మాట్లాడినా ఆకాశం మీద ఉమ్మేసినట్టేనని పేర్కొన్నారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఉత్తమ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

GURU NANAK UNIVERSITY
Hyderabad EMPOWERING YOUTH
Ibrahimpatnam, R.R. Dist - 501506, Telangana
Established Under, The Telangana State Private Universities (Establishment & Regulation) Act, 2018, and The Telangana Gazette, Part IV B Extraordinary Published by Authority vide TS Act II of 2024
Ph.D. ADMISSION NOTIFICATION
APPLICATIONS ARE INVITED FROM ELIGIBLE CANDIDATES FOR ADMISSION INTO THE FOLLOWING Ph.D. (FULL / PART TIME) PROGRAMS
FACULTY OF ENGINEERING AND TECHNOLOGY
- Computer Science and Engineering
- Electronics & Communication Engineering
- Information Technology
- Biotechnology Engineering
FACULTY OF COMMERCE AND MANAGEMENT
- Commerce
- Management
FACULTY OF SCIENCES
- Computer Science and Applications
- Mathematics
- Physics
- Chemistry
FACULTY OF ARTS
- English Language
- English Literature
TEACHING ASSISTANTSHIP / SCHOLARSHIPS AVAILABLE FOR SELECTED FULL TIME RESEARCH SCHOLARS
Fee discounts can be given to deserving full time candidates based on interview performance and research progress
Last date of Application: 16th September, 2024
For more information & Online Applications form, visit:
https://gnuindia.org/phd-admission-open.php
Helpline: +91 80082 95550 / 80082 95551
e-mail: phdadmissions@gnuindia.org

అంగన్‌వాడీల్లో కుళ్లిన కోడిగుడ్లు

కోటపల్లి, ఆగస్టు 31 : గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు అనారోగ్యానికి కేరాఫ్‌గా మారుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం కారణంగా నాసిరకమైన గుడ్లు సరఫరా అవుతున్నాయి. ఆగస్టు 4న మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పిన్నారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిన కోడిగుడ్లు పంపిణీ చేయగా, గర్భిణులు, బాలింతలు ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా శనివారం ఎసన్వాయి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పంపిణీ చేసిన కోడిగుడ్ల కుళ్లిపోయాయి. గర్భిణులు, బాలింతలు ఇంటికి తీసుకెళ్లి ఉడకబెట్టగా కుళ్లిన వాసన రావడంతో బయటపడేశారు. ఈ విషయమై సూపర్‌వైజర్ మాధవిని వివరణ కోరగా.. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



కోటపల్లి మండలం ఎసన్వాయి గ్రామంలో పంపిణీ చేసిన కుళ్లిన గుడ్లు

నీటి వాటా తేల్చకుంటే పోరాటమే

- మంత్రుల సమీక్ష వెనుక నీటి దోపిడీ
- ఆదివాసీ ప్రాంతాలకు సాగు నీరేది?
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్

ఏటూరునాగారం, ఆగస్టు 31: ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్టు వద్ద మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క నిర్వహించిన అత్యవసర సమీక్ష వెనుక మలిదశ నీటి దోపిడీ దాగి ఉందని, గోదావరి నీటిలో ఆదివాసీ రైతుల వాటా ఏదని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గోదావరి నుంచి నీటిని తీసుకెళ్లి ఇంకెన్నాళ్లు మోసం చేస్తారో మంత్రులు పొంగులేటి, సీతక్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల అభివృద్ధి విషయంలో సీతక్క సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. సమ్మక్క బరాజ్ పేరు పెట్టి సమ్మక్క వారసులకు చిప్ప మిగిలిస్తున్నారని ఎద్దేవా చేశారు. నీటి వాటా తేల్చకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నది మొత్తం ఆదివాసీలు నివసించే భూభాగంలో ప్రవహిస్తున్నప్పటికీ నదిపై కట్టిన ప్రాజెక్టుల నుంచి ఆదివాసీ రైతులకు మాత్రం నీటి వాటా లేదని పేర్కొన్నారు. దేవాదుల ప్రాజెక్టు తలాపున పారుతున్నా తుపాకులగూడెం, దేవాదుల గ్రామాలకు బిందెడు నీళ్లు కూడా లేవని వాపోయారు. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాలకు రెండు పంటలు పండించేందుకు నీటిని తీసుకుపోతున్నారనే తప్ప.. స్థానిక ఆదివాసీలకు చెందిన ఒక్క ఎకరం భూమికైనా నీరివ్వలేదని విమర్శించారు. ఆదివాసీల సాగు భూములు దేవాదుల ప్రాజెక్టు కింద ఎన్ని ఉన్నాయో గుర్తించి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. 2004లో ప్రాజెక్టు నిర్మించే సమయంలో స్థానిక భూములకు సాగు నీరు అందించాలని సీతక్క పాదయాత్ర చేశారంటూ గుర్తుచేశారు. ఎత్తయిన ప్రాంతంలో ఉన్న కొత్తగూడ, పాకాల ప్రజలు ఎండాకాలం వస్తే తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని, పాకాల సరస్సుకు 2 టీఎంసీల నీటిని తరలించాలనే ప్రణాళిక ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రాజెక్టు ప్రారంభానికి సోనియాగాంధీ వచ్చిన సమయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, గార్డెనింగ్ కోసం సేకరించిన భూమికి నష్టపరిహారం ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆదివాసీలకు భూమి ఇవ్వాలని, ప్రాజెక్టులో నీటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీటి వాటాను తేల్చకుంటే ప్రత్యక్ష పోరాటాలు తప్పవని అరుణ్‌కుమార్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

నోట్ల కట్టలతో దొరికినోళ్లే డెకాయిట్లు

- నోరు అదుపులో పెట్టుకోకుంటే ప్రజలే బుద్ధి చెప్తారు
- మంత్రి ఉత్తమ్‌పై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆగ్రహం

సూర్యాపేట, ఆగస్టు 31 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో డెకాయిట్ల పాలన సాగుతున్నదని, నోట్ల కట్టలతో దొరికిన దొంగలే పాలకులయ్యారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ కేసీఆర్‌ను డెకాయిట్ అంటూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు నోరు అదుపులో పెట్టుకోకుంటే ప్రజలే ప్రభుత్వం అంతు చూస్తారని హెచ్చరించారు. శనివారం ఆయన సూర్యాపేటలో మీడియాతో మాట్లాడారు. లక్షలాది రూపాయల ముడుపులు ఇవ్వజూపి మీడియాకు అడ్డంగా దొరికిన వ్యక్తి ఒకరు, వాహనంలో వెళ్తూ నోట్ల కట్టలు కాలిపోయిన ఘటనకు సంబంధించిన మరొకరు నేడు పాలకులు కావడం తెలంగాణ ప్రజల దౌర్భాగ్యమని పేర్కొన్నారు. ఉత్తమ్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని, బహుషా సీఎం పదవి దక్కలేదనే బాధ అలా మాట్లాడిస్తున్నట్టుందని ఎద్దేవా చేశారు. ఉత్తమ్ అంత చేతగాని మంత్రి మరొకరు లేరని, బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన నీటిని కూడా ఇవ్వలేక దద్దమ్మలా ఉండిపోతున్నారని ఫైర్ అయ్యారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ నిండుగా ఉండి.. లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున్నా.. కాల్వల్లో సగం నీళ్లు కూడా రావడం లేదని జాన్‌పహడ్, పాలకీడు, కనగల్ తదితర ప్రాంతాల రైతుల నుంచి తమకు ఫోన్లు వస్తున్నాయని చెప్పారు. మరో మంత్రి నియోజకవర్గమైన నల్లగొండలో.. రెండు రోజులపాటు నీళ్ల కోసం రైతులు రోడ్లపైకి వచ్చిన పరిస్థితి దాపురించిందని విమర్శించారు. సాగునీటి ధర్నాలు ఇలాగే కొనసాగితే.. యాసంగి నాటికే కాంగ్రెస్ మంత్రులు ప్రజల్లో తిరుగలేరని హెచ్చరించారు.

కాళేశ్వరంపై ఇప్పుడేం చెప్తారు?

బీఆర్ఎస్ హయాంలో ఐదేండ్లపాటు తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలకు కాళేశ్వరం జలాలు వస్తే.. అవి కాళేశ్వరం కాదు, తాము నిర్మించిన ఎస్సారెస్పీ నీళ్లు అన్న కాంగ్రెస్ నేతలు.. నేడు ఏం సమాధానం చెప్తారని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రస్తుతం కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తికి నీళ్లు ఎందుకు రావడం లేదో చెప్పాలని కోరారు. ఇప్పటికైనా కన్నెపల్లి పంపును ప్రారంభించి లోయర్ మానేరు కింద ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం విషయంలో కూడా తప్పుడు మాటలు మాట్లాడి కాళేశ్వరం కొట్టుకుపోయిందన్నవారు.. అదే ప్రాజెక్టు పంపులు ఎలా ఆన్ చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని, ఆ సమస్యలపై త్వరలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు.

ఉత్తమ్‌వి చిల్లర మాటలు

- దేవాదులపై సాగునీటి మంత్రికి అవగాహన లేదు
- కేసీఆర్‌తోనే ప్రాజెక్టుకు పునాది
- కేసీఆర్ అపరభగీరథుడని పొగిడిందే కడియం
- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం



హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్. చిత్రంలో మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, తాటికొండ రాజయ్య

వరంగల్, ఆగస్టు 31 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): దేవాదుల ప్రాజెక్టుపై కాంగ్రెస్ మంత్రులకు కనీస అవగాహన లేదని, సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.6,500 కోట్లతో దేవాదుల ప్రాజెక్టును అభివృద్ధి చేసిందని, సమ్మక్క బరాజ్ నిర్మాణంతో దేవాదుల ప్రాజెక్టు నుంచి ఏడాది మొత్తం నీటిని ఎత్తిపోసే వసతి కలిగిందని చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసాను పక్కన బెట్టడానికి ఇన్నాళ్లు ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అని కథలు చెప్పిందని, ఇప్పుడు హైడ్రా పేరుతో హైడ్రామా ఆడుతున్నదని ఫైర్ అయ్యారు. శనివారం ఆయన హనుమకొండలోని బీఆర్ఎస్ ఆఫీస్‌లో మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. దేవాదుల ప్రాజెక్టు మీద కాంగ్రెస్ మంత్రులకు అవగాహన లేక కేసీఆర్‌పై చిల్లర మాటలు మాట్లాడారని విమర్శించారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని కేసీఆర్ ప్రశ్నించినందుకే దేవాదుల ప్రాజెక్టుకు పునాదులు పడ్డాయని గుర్తుచేశారు. కేసీఆర్ ఉద్యమంతో టీడీపీ ప్రభుత్వం దేవాదులకు పునాది వేసినప్పుడు కడియం శ్రీహరి భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారని, బీఆర్ఎస్ హయాంలో రూ.6500 కోట్లతో ప్రాజెక్టును అభివృద్ధి చేసినప్పుడు కడియం శ్రీహరి మంత్రిగా ఉన్నారని, 'కేసీఆర్ అపర భగీరథుడని, ఆయన వల్లే దేవాదుల ప్రాజెక్టు పూర్తయి ఉమ్మడి వరంగల్ జిల్లా సస్యశ్యామలం అవుతున్నదని' కడియం శ్రీహరి ప్రశంసించారని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి.. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పక్కన కూర్చొని బీఆర్ఎస్ ప్రభుత్వంపై తోచినట్టుగా మాట్లాడుతున్నారని, పదవుల కోసం పార్టీలు మారుడు కడియం శ్రీహరి ఇష్టంగానీ.. రాజకీయాల కోసం మాట మార్చడం సరికాదని హితవు చెప్పారు.

కాంగ్రెస్ కరువు తెచ్చింది : రాజయ్య

కేసీఆర్ హయాంలో మండుటెండలో సైతం చెరువులు నిండుకుండలా ఉండేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక సాగునీటి నిర్వహణలో విఫలమై కరువు తెచ్చిందని మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టుపై కాంగ్రెస్ మంత్రుల ఆరోపణలకు కడియం శ్రీహరి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిగ్గు, శరం ఉంటే బీఆర్ఎస్‌తో వచ్చిన ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అతి పెద్ద డెకాయిట్ అని మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి విమర్శించారు. నిరుడు ఇప్పటికే దేవాదుల నుంచి 16.5 టీఎంసీల నీటిని ఎత్తిపోశారని, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ మొదలు పెట్టలేదని దుయ్యబట్టారు. ప్రజాపాలన తెస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ప్రజలను మభ్యపెట్టే పాలన తెచ్చిందని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మండిపడ్డారు. ఆర్మీలో ఉన్నప్పుడు డెకాయిట్ పనులు చేయడం వల్లే ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని వెళ్లగొట్టారని ఆరోపించారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
- ★రెడ్డి : 28 Yrs, 6ft", MBBS, MD, Doctor, ప్రాపర్టీ 25 Cr వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
- ★రెడ్డి : 30 Yrs, 5'10' MS, Australia, SWE, 100K ప్రాపర్టి 20 Cr వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
- ★ కాపు : 28 Yrs, 5'10' B.Tech, SWE, 18Lakhs ప్రాపర్టి 30 Cr వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
- ★ మున్నూరు కాపు : 30 Yrs, 5'10' B.Tech, SWE, HYD, 30Lakhs వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
- ★ పద్మశాలి : 28 Yrs, 5'9' B.Tech, SWE, 11Lakhs ప్రాపర్టి 5Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
- ★ గౌడ : 33 Yrs, 5'10' MBA, SWE, 13Lakhs గల వరుడికి తగిన వధువు కావలెను 9010051444
- ★ ముదిరాజ్ : 30 Yrs, 5'11' B.Tech, SWE, 30Lakhs ప్రాపర్టీ 20 Cr వరుడికి తగిన వధువు కావలెను 9246960888
- ★ లింగాయత్ : 33 Yrs, 5'8' B.Com, గవర్నమెంట్ జాబ్, 50,000/- PM వరుడికి తగిన వధువు కావలెను 9010051444
- ★ కుల పట్టింపు లేదు : 29 Yrs, 5'9' B.Tech, SWE, 18 Lakhs వరుడికి తగిన వధువు కావలెను 9701960229
- ★ 2వ పెళ్ళి - రెడ్డి : 44Yrs, 5.6", M.Tech SWE, 30Lakhs వరుడుకి తగిన వధువు కావలెను. 9248064777

వరుడు కావలెను
- ★రెడ్డి : 28 Yrs, 5.6", MBBS, MD, Doctors, ప్రాపర్టీ 20Cr గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
- ★రెడ్డి: 28 Yrs, 5.6", B.Tech, SWE, 16 Lakhs, ప్రాపర్టీ గల 10 Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
- ★కాపు: 29 Yrs, 5.8", MBA (11M) SWE, 45 Lakhs ప్రాపర్టీ గల 20 Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
- ★పద్మశాలి: 28 Yrs, 5.8", BE, SWE, Singapor, 95K ప్రాపర్టీ గల 5Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
- ★మున్నూరు కాపు: 29 Yrs, 5'8", M.Tech, (IIT), SWE, 20Lakhs, గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
- ★పద్మశాలి: 28 Yrs, 5'8", BE, SWE, Singapure, 95K, ప్రాపర్టీ గల 5Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
- ★గౌడ: 31 Yrs, 5ft, MBA, SWE, Hyderabad 18 Lakhs గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
- ★ముదిరాజ్: 28 Yrs, 5'4", B.Tech, SWE, Bangalore, 20 LPA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
- ★పెరిక: 24 Yrs, 5'4", MS (Pursuing) USA గల వధువుకి Any USA తగిన వరుడు కావలెను. 9010051444
- ★కుల పట్టింపు లేదు: 29 Yrs, 5'7", B.Tech, SWE, 30,000/- PM గల వధువుకి Any వరుడు కావలెను. 7207930999

వరుడు కావలెను
★ఆర్య వైశ్య: 21y&23y&24y&26y&28y&30y&31y & 33y&34y&36y&37y&39y&41y&42y&44y&45y&47y &48y&50y&53y&55y&57y&58y&59y/జి.సుప్రజా గుప్తా "మా సేవ" (Since1998):PH/WA:9291503949.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/- 9848077857